వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 30 జులై 2025



## వరిలో కలుపు యాజమాన్య పద్ధతులు పాటించాలి

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జులై29: వాయిస్ టుడే మండలం రేగడి మద్దికుంట గ్రామంలో క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ పంట దిగుబడి పైన కలుపు యజమాన్యం చాలా కీలకమని కావున రైతులు సరైన యజమాన్య పద్ధతులు పాటించి కలుపును నిర్మూలించి, సరైన మోతాదు మేరకు మాత్రమే పంటకు నత్రజని సంబంధిత ఎరువులు వాడాలని అన్నారు, సాగులో సలహాలకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు..




## విద్యాలయాల వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి

**విద్యాలయాల సమయానికి బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.**

**బడి బస్సులను పునఃప్రారంభించాలి**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 29: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం మొదలుకొని వివిధ మండలాలలో విద్యాలయాల వద్ద బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని, విద్యాలయాల సమయానుగుణంగా విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, బడి బస్సులను తిరిగి ప్రారంభించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్సు డిపో మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జే గణేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, రామచంద్ర డిగ్రీ పీజీ కళాశాలలు అదేవిధంగా పలు ప్రైవేటు విద్యాసంస్థలు అనేకం ఉన్నాయి. ఇంటి వద్ద పరిస్థితితుల రిత్యా పేద విద్యార్థులు రవాణా సౌకర్యం పెరగడంతో ఎక్కువ మంది విద్యార్థులు గ్రామాలనుండి విద్యాసంస్థలకు హాజరవుతున్నారు. పట్టణంలోని రామచంద్ర డిగ్రీ కళాశాల పట్టణ చివరలో ఉన్నందున పలు సంక్షేమ హాస్టల్స్ కొత్తగూడెం పట్టణ ఇటు చివరన ఉన్నందువల్ల హాస్టల్ విద్యార్థులు కూడా బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. ఇదేవిధంగా పలు మండల కేంద్రాలలో కూడా డిగ్రీ, ఇంటర్ కళాశాలలు గ్రామాల చివర ఉన్నాయి. కేవలం బస్టాప్ ల వద్ద మాత్రమే బస్సును ఆపటం వలన విద్యార్థులు ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. అతికొద్ది బస్సులు మాత్రమే విద్యాలయాల వద్ద ఎప్పుడో ఒకసారి ఆపుతున్నారు. కేవలం కొత్తగూడెం ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు మాత్రమే బస్సు సౌకర్యం ఉన్నది. ఈ సందర్భంలోనే గతంలో నడిపిన బడి బస్సు తిరిగి ప్రారంభించాలని, విద్యాసంస్థల సమయానుకూలంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి. భార్గవ్ కె.నిఖిల్ వి. నవదీష్ . సన్నీ. యశ్వంత్ వి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గోదాదేవి సమేత మన్నారు రంగనాయకస్వామి వార్షికోత్సవాలు..!

**స్వామి వారిని దర్శించుకున్న ఏనుగు సుదర్శన్ రేడ్డి**

వాయిస్ టుడే న్యూస్, జులై 29 ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా ఘటకేసర్ మండలం ఏదులాబాద్ లోని రంగనాథ స్వామి వారి దేవాలయ వార్షికోత్సవాల్లో భాగంగా దేవాలయన్ని సందర్శించి గోదాదేవి రంగనాయక స్వామి వారిని స్థానిక బిజెపి నాయకులతో కలిసి దర్శనం చేసుకున్న మెడ్చల్ కాంటెస్టడ్ ఎమ్మెల్యే మాజి ఎంపీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిజెపి సిపియర్ నాయకులు గోంగళ్ళ బాలేష్, మాజి వార్డు సభ్యులు బిజెపి ఉపాధ్యక్షులు బేల సురేష్, స్థానిక బిజెపి నాయకులు లక్ష్మణ్, మహేష్, బాలు యాదవ్, ఉదయ్ మల్లేష్ ముదిరాజ్ జగదీష్, వేంకటేశ్, మరియు స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతి వృత్తులకు భవిష్యత్తులో విలువ పెరుగుతుంది

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో "ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్" శిక్షణకు మొదటి బ్యాచ్ ఎంపిక పూర్తయింది**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 29్రా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువత చేతివృత్తుల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం పాల్వంచలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్" కోర్సుపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ "కంప్యూటర్ ప్రోగ్రామ్ చేయగలదు కానీ ఫర్నిచర్ తయారు చేయలేదు. ఈ వృత్తుల్లో స్థిరత, ఆదాయం రెండూ ఉంటాయి" అని పేర్కొన్నారు.

ఈ శిక్షణ పూర్తి అయిన అనంతరం నెలకు రూ. 15,000 నుండి రూ. 30,000 వరకు పారితోషికంతో ఉద్యోగ అవకాశాలు ఉండగా, కొందరికి రూ. 1 లక్ష వరకు వేతనాలు అందే అవకాశముందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని యువత వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎన్ ఎస్ టి ఐ %-% ఎఫ్ ఎఫ్ ఎస్ సీ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించాయి. ఫర్నిచర్ అండ్ ఫిటింగ్స్ స్కిల్ కౌన్సిల్ ( ఎఫ్ ఎఫ్ సి ఎస్) రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ పీ. ఆధ్వర్యంలో శిక్షణా అవకాశాల గురించి సమగ్రంగా వివరించారు.



డ్రాయింగ్ %ఒ% టెస్ట్ ద్వారా ఎంపిక %-% మొదటి బ్యాచ్‌కు శుభారంభం

ఈ కార్యక్రమంలో నిర్వహించిన డ్రాయింగ్ మరియు టెస్ట్ ద్వారా మొదటి బ్యాచ్‌గా 10 మంది గిరిజన యువత ఎంపికయ్యారు. వారు ఎన్ ఎస్ టి ఐ హైదరాబాద్‌లో మూడు నెలల పాటు శిక్షణ పొందనున్నారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలు:

- డి. రామ్ చరణ్ (బెండలపాడు)
- కె. జంపన్న బాబు (బొజ్జిగుప్ప రామచంద్రుని పేట)
- కె. వెంకటేష్ (బెండలపాడు)
- కె. అఖిల్ (ఇల్లందులపాడు తండా)
- డి. అర్జున్ రావు (వడ్డే రంగాపురం)
- బి. రాజు (మణుగూరు)
- బి. విష్ణువర్ధన్ (రామవరం)
- కె. ప్రసాద్ (రామచంద్రుని పేట)
- కె. రామకృష్ణ (బొజ్జిగుప్ప)
- ఎస్. వీరేంద్ర గోపాలస్వామి (బెండలపాడు)

ప్రతి అభ్యర్థికి జిల్లా యంత్రాంగం ద్వారా రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ. 5,000 చొప్పున అందించనున్నారు.

సి ఎస్ ఆర్ ద్వారా వసతి %ఒ% భోజనం %-% అభిమన్య ఇంటీరియో డొనేషన్

అభిమన్య ఇంటర్యూ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ వర్మ , ఎంపికైన అభ్యర్థుల కోసం హైదరాబాద్‌లో మూడు నెలల పాటు వసతి భోజన ఖర్చుల నిమిత్తం రూ. 1,12,200 విలువైన చెక్కును కలెక్టర్ కు అందజేశారు. ఈ సాయం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ( సిఎస్ఆర్) పథకం ద్వారా చేయబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ దిలీప్ వర్మ ను ప్రత్యేకంగా అభినందించారు. ఎఫ్ ఎఫ్ ఎస్ సి రీజినల్ స్కిల్ చాప్టర్స్ సౌత్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ పీ. మాట్లాడుతూ, ఫర్నిచర్ రంగంలో పాన్ ఇండియా స్థాయిలో నెలకు రూ. 1 లక్ష వరకు సంపాదించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మంగళవారం ఎన్నికైన అభ్యర్థులకు ఆగస్టు 4 తారీకు నుండి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

కార్యక్రమంలో స్కిల్ అకాడమీ అసిస్టెంట్ మేనేజర్ అబ్బోజీ సంతోష్ చారి, మెప్మా పిడి రాజేష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా కార్పెంటర్ల సంఘం అధ్యక్షుడు రామడుగు రామాచారి తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి గురుకుల పాఠశాల సందర్శన

**పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు - తుంగతుర్తి రవి.**

**విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రేవంత్ సర్కార్ కృషి.**

**హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యం, మిస్ చార్జీల పెంపు హర్షనీయం.**

వాయిస్ టుడే న్యూస్, జులై 29 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ బాబు తో కలిసి సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను,విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను,నిత్యం పెడుతున్న ఆహార పట్టికను,తరగతి గదులను పరిశీలించారు.విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ విద్యా వ్యవస్థను అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని,గురుకుల విద్యార్థులకు,హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యాన్ని అందిస్తూ,నాణ్యమైన ఆహారం,మంచి పోషకాలు అందించేందుకు మెస్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. మేడిపల్లిలో సుమారు 480 మంది విద్యార్థులు ఉన్నారని,పాఠశాల ప్రిన్సిపాల్ సీసీ కెమెరాలు ఏర్పాటు ఐమాక్స్ లైట్లు,వీక్లీ ఫోగ్గింగ్,వాటర్ ట్యాప్స్,శానిటేషన్,ఏర్పాటుకు కృషి చేస్తానని తుంగతుర్తి రవి అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ శ్రీదేవి,ప్రణయ్, నాగరాజు,శ్రీకాంత్, ఉపేందర్,సాయి,అజయ్ ఉపాధ్యాయబృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాపులు, పీఏసీఎస్ గోదాంలలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: జిల్లాలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాపుల నిర్వాహకులు తమ ఈ పాస్ యంత్రాలలోని నిల్వ దుకాణాల్లో ఎరువులు, ఇతర సరుకు నిల్వ సరిగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ గోదాం, గొల్లపల్లిలో శ్రీ సాయినాథ్, బొప్పాపూర్ రోడ్ లోని శ్రీ మహేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాల్లో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణాల్లోని రికార్డులను సరుకు నిలువను లైసెన్సులను వారు అమ్మే పురుగు మందులను పరిశీలించారు. ఇకముందు స్టాక్ లో తేడా ఉండవద్దు.. ఈ సందర్భంగా ఆయా ఎరువుల దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను, లైసెన్సులను పరిశీలించారు. ఈపాస్ యంత్రంలోని స్టాకు.. గోదాంలో ఉన్నటువంటి స్టాకు యూరియా బస్తాలను స్వయంగా లెక్కించి, సరి చూసారు. స్టాకు లో స్వల్ప తేడాను గమనించి ఇకముందు ఈ విధంగా స్టాక్ లో తేడా లేకుండా సరియైన విధంగా నిర్వహించాలని షాపు యజమానులను ఆదేశించారు. పురుగు మందులను శాంపుల్ టెస్ట్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రైతులకు ఎరువులు, ఇతర సామాగ్రి విషయంలో ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఎరువుల, విత్తనాలు విక్రయాలు నిబంధనల ప్రకారం నాణ్యమైనవి విక్రయించాలని చేయాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫజల్ బేగం జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# జనాభా లెక్కల్లో మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్‌గా ప్రత్యేక క్యాటగిరిగా గిరిజన తెగలను గుర్తించాలి

## గవర్నర్‌కు గిరిజన సంఘం వినతి

భద్రాచలం, జూలై 29 : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 2027 జనాభా లెక్కల మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ గా గానీ, ప్రకృతి ఆరాధకులుగా అనే పేరు తో గానీ ప్రత్యేక క్యాటగిరిగా గిరిజన తెగలను గుర్తించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం కోరింది. సంఘం ఆధ్వర్యం లో ప్రతినిధులు మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు నాయకత్వం లో మంగళవారం గవర్నర్ ను కలిసి తెలంగాణ రాష్ట్రం లోని గిరిజన సమస్యల పై ఒక వినతి పత్రం సమర్పించారు. వివిధ అంశాలను గవర్నర్ కు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో 33 తెగలు కు చెందిన 33 లక్షల మంది గిరిజనులు ఉన్నారని ఆ వినతి పత్రం లో తెలిపారు. వీరు ప్రధానంగా ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1180 షెడ్యూల్డ్ గ్రామాలు, మైదాన ప్రాంతంలోని అన్ని జిల్లాల్లో నివసిస్తున్నట్లు చెప్పారు. ఆదివాసి గిరిజన తెగల్లో ముఖ్యంగా కోయ, గోండి, కొలామి, లంబాడా, ఎరుకల భాషలు స్వంత మాండలికాల లో మాట్లాడతారని పేర్కొన్నారు. వీరు మాట్లాడే భాషలకు లిపి లేకపోవడం వలన క్రమేణా వాటి ఉనికిని కోల్పోతున్నాయని వివరించారు. ఆదివాసి గిరిజన తెగలు తరతరాలుగా పూర్వీకుల నుండి కొండలు, నదులు, చెట్లు, జంతువులు, ప్రకృతి ని దైవంగా కొలుస్థూ ప్రకృతి ఒడి లో జీవిస్తుంటారని వివరించారు.



వారి వారి తెగల సాంప్రదాయ పద్ధతులే మతపరమైన ఆచారంగా కొనసాగుతుంటాయని తెలిపారు. వీరు విగ్రహారాధన కాకుండా ప్రకృతినే ఆరాధ్య దైవంగా కొలుస్తారని తెలిపారు. తెగల సంస్కృతి, ఆచారాలు, క్రతువులు పాటిస్తూ ఇతర మతాల ఆచారాలకు దూరంగా ఉంటారని పేర్కొన్నారు. మారిన పరిస్థితుల్లో గత కొన్ని సంవత్సరాలుగా వీరు ఇతర మతాల ప్రభావంకు గురవుతున్నారని తెలిపారు. దీనివలన ఆదివాసి గిరిజన తెగల స్వంత సాంస్కృతిక , సామాజిక జీవన అస్థిత్వం ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేసారు.

దేశంలో ఇప్పటివరకు జరిగిన జనాభా లెక్కల్లో గిరిజనులు ఇతర మతపరమైన ఆచారాలలో నమోదు చేయబడ్డారని తెలిపారు. వారు వేర్వేరు ఆదివాసి గిరిజన విశ్వాసాలు, ఆచారాలకు చెందిన వారనే వాస్తవాన్ని ఇది అస్పష్టం చేస్తుందని తెలిపారు.

ఈ నేపథ్యం లో తెలంగాణలోని 33 షెడ్యూల్ తెగల ప్రజల గణన కోసం కేంద్ర ప్రభుత్వం 2027లో చేపడుతున్న జనాభా లెక్కల్లో మతం అనే క్యాటగిరిలో షెడ్యూల్ తెగలు లేదా ప్రకృతి ఆరాదకులుగా ప్రత్యేక కాలంను చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ విధం గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగు సూచనలు ఇవ్వాల్సిందిగా గిరిజన సంఘం గవర్నర్ ను కోరింది.

**నాన్ షెడ్యూల్ లో ఉన్న వెయ్యి గిరిజన గ్రామాలను షెడ్యూల్ లో చేర్చాలి :**

తెలంగాణ రాష్ట్రంలో ఐదవ షెడ్యూల్ ప్రాంతానికి అనుకొని ఉన్న 50 శాతం నుండి 100 శాతం గిరిజన జనాభా కలిగిన నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంలో చేర్చాలని కోరారు. ఈ గ్రామాలలో గిరిజనులు ఐటిడిఏ పథకాలు పొందలేకపోతున్నట్లు తెలిపారు. వారి భూములు 1/70, పీసా చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. తెగ సర్టిఫికెట్ పొందడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఈ దృష్ట్యా ఈ గ్రామాలను ఐదవ షెడ్యూల్లో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సింది గా గవర్నర్ ను కోరారు. గవర్నర్ ను కలిసిన ప్రతినిధి బృందంలో మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబురావు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవి కుమార్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. ధర్మ నాయక్, ఆర్ శ్రీరాం నాయక్ లు ఉన్నారు.